క్లుప్తంగా

వృద్ధులకు అన్నదానం

పామర్రు: స్థానిక వాసవీ శరణాలయంలోని వృద్ధులకు కార్తికమాసం సందర్భంగా దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దాతలు తోట్లవల్లూరు మండలం ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, భద్రిరాజు పాలెం వైఎస్సార్ సీపీ నాయకులు మానేపల్లి వెంకట పరుసు రామారావు, వెంకట సరస్వతి దంపతుల సౌజన్యంతో కార్తికమాసం సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. శరణాలయ నిర్వా హకులు ఘంటసాల భరతుడు పాల్గొన్నారు.

సుబ్బారాయుడికి వెండి సమర్పణ

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెంసెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి దాతలు శుక్రవారం వెండిని సమర్పించారు. కలిదిండికి చెందిన ఊర శ్రీధర్, కల్యాణి దంపతులు అంతరాలయ ముఖద్వారానికి వెండి తాపడం నిమిత్తం 500 గ్రాముల వెండిని ఆలయ కార్యాలయంలో చైర్మన్ శొంఠి నాగరాజుకు అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా దేవి హోమం

పామర్రు: స్థానిక విజయవాడ రోడ్డులోని శ్రీ అంకమ్మతల్లి ఆలయంలో కార్తిక మాసం శుక్రవారం పురస్కరించుకుని ఆలయంలో దేవీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వరదా అప్పారావు, సభ్యులు కోటి పాండు రంగారావు, మేకా పేరయ్య, ఉమా మహేశ్వర రావు, కె.వెంకట మురళీకృష్ణ, పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

మండవల్లి: మెగా కంప్లీషన్ డ్రైవ్‌లో భాగంగా మండవల్లి వెలుగు సమావేశ మందిరంలో తహసీల్దార్ కే రాజ్‌కుమార్, ఎంపీడీఓ సీకే వెంకటరమణ, ఏపీఎం రాజశ్రీ పర్యవేక్షణలో హౌసింగ్ ఏఈ వీవీ శేఖర్ మెగా కంప్లీషన్‌లో భాగంగా శుక్రవారం సమావేశం నిర్వహించారు. నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్న లబ్ధిదారుల అంతా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయడానికి మెగా కంప్లీషన్ డ్రైవ్ దోహదపడుతుందని ఏఈ శేఖర్ పేర్కొన్నారు. 426 గృహాలు నిర్మించే విధంగా టార్గెట్ నిర్దేశించామన్నారు. మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వీఏఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

కైకలూరు: గృహనిర్మాణశాఖ నిర్దేశించిన సమయానికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసే విధంగా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెలుగు సీసీలు లబ్ధిదారులను సమాయత్తం చేయాలని మండల ప్రత్యేకాధికారి, ఏలూరు జిల్లా డీఎల్‌పీవో కెపి.చంద్రశేఖర్ చెప్పారు. మండల హౌసింగ్ ఏఈ వివిఎస్.శేఖర్ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ హాలులో మండల స్థాయి హౌసింగ్ కంప్లీషన్ మేళా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రత్యేకాధికారి మాట్లాడుతూ 2023 డిసెంబరు 1 నుంచి 2024 జనవరి 31 వరకు మండలంలో 1137 ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. తహసీల్దారు బి.మురళీకృష్ణ, హౌసింగ్ ఏఈ శేఖర్, ఎంపీడీవో ఎస్.ఉమామహేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శరణ్, ఇంజినీరంగ్ అసిస్టెంట్లు, వెలుగు సీసీలు, వీవోలు హాజరయ్యారు.

ఎకో సెన్సిటివ్ జోన్ 500 మీటర్లకు పరిమితం చేయండి

పీసీసీఎఫ్‌కు ఎమ్మెల్సీ జయమంగళ వినతి



కైకలూరు: పర్యావరణ అత్యంత సున్నిత ప్రాంతం (ఎకో సెన్సిటీవ్ జోన్) నుంచి కొల్లేరును 500 మీటర్ల వరకు మాత్రమే పరిమితం చేయాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కోరారు. గుంటూరులో ఆంధ్రప్రదేశ్ అరణ్యభవన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (పీసీసీఎఫ్) వై.మధుసూదనరెడ్డికి, వైల్డ్ లైఫ్ డీఎఫ్‌వో రవిశంకర్‌తో కలిసి వినతిపత్రాన్ని శుక్రవారం అందించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ కొల్లేరులో లైడార్ సర్వే (లైట్ డిటెక్షన్ అండ్ రేంజ్) జరుగుతున్న నేపథ్యంలో కొల్లేరు విస్తీర్ణంపై మాట్లాడారు. కొల్లేరు అభయారణ్యం విషయంలో జీవో 120 ప్రకారం హైకోర్టు, సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సీఈసీ) రిపోర్ట్ ప్రకారం సుప్రీం కోర్టు 2006లో ఇచ్చిన తీర్పు అనుసరించి కొల్లేరు అభయారణ్యం 77,138 ఎకరాలలోపు మాత్రమే నిర్ణయించిందని, ఆ మేరకే నిర్ణయాలు ఉండాలన్నారు.ప్రజలు, పర్యావరణ రెండూ ముఖ్యమని, కొల్లేరు సర్వే విషయంలో ఎవరూ అపోహలు పడవద్దనిఎమ్మెల్సీ చెప్పారు. కొల్లేరు అభయారణ్య పరిధిలోనే ప్రస్తుత కార్యక్రమాలు నిర్వహించాలని డీఎఫ్‌వో రవికుమార్‌కు పీసీసీఎఫ్ మౌఖిక ఆదేశాలు అందించారని ఎమ్మెల్సీ తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ

కైకలూరు: నియోజకవర్గంలో క్రైస్తవులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. కైకలూరు నివాసగృహం వద్ద నాలుగు మండలాల్లో డిసెంబరులో నిర్వహించనున్న ఐక్య గ్రాండ్ క్రిస్మస్ వేడుకల పోస్టర్లను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. నిర్వాహకులు గోట్రూ ప్యాట్రిక్ పాల్ మాట్లాడారు. బిషప్ స్టివెన్, రెవరెండ్ శ్యామ్ జె వేదాల, ఫాస్టర్ ఎం.జ్యోతిరాజు, పిన్ని సామ్యూల్ ప్రధాన ప్రసంగీకులుగా హాజరవుతారని తెలిపారు. నాలుగు మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి సీఎం జగన్

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం



విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, పక్కన ప్రజాప్రతినిధులు, నాయకులు

కోసూరు(మొవ్వ): 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం కోసూరు గ్రామంలో శుక్రవారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతిలతో కలిసి రూ.21.80 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.2.50 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సామర్థ్యం గల విద్యుత్ సబ్ స్టేషన్‌ని, ఎంపీ నిధుల నుంచి సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ మల్టీపర్పస్ భవనాన్ని, రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన కోసూరు గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభిచారు. రూ.5 లక్షల జెడ్పీ నిధులతో అభివృద్ధి చేయనున్న బీసీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యవసాయ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గోగినేని పెరుమాళ్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో టీడీపీ నా యకుల దగ్గరకు వెళ్లి పార్టీ సభ్యత్వం తీసుకున్న వా రికే సంక్షేమ పథకాలు అందేవని.. నేడు వైఎస్సార్ సీపీ పాలనలో ఏ రాజకీయాలకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం ఓ వైపు అభివృద్ధి మరో వైపు రెండు కళ్లుగా భావిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకు పోతున్నారని అన్నారు. కోసూరు గ్రామంలోనే సుమారు రూ.7 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. రూ.25 లక్షలతో లేవుట్‌ల అభివృద్ధి, రూ.2.50కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్, నాడు-నేడు, సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మాణం, ఇళ్ల స్థలాల కేటాయింపు, లేవుట్ అభివృద్ధి, రహదారుల అభివృద్ధి లాంటి అనేక కార్యక్రమాలను చేపట్టామని వివరించారు.

రైతులకు అండగా ఉంటాం.. ఉయ్యూరు ఆర్డీవో రాజు

రైతులు పడుతున్న ఇబ్బందులను పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ తమ దృష్టికి తీసుకువచ్చారని, తక్షణమే మొవ్వ మండలానికి 10 లారీలను కేటాయిస్తున్నట్లు ఆర్డీవో, సివిల్ సప్లయిస్ డీఎం రాజు తెలిపారు. కోసిన పంటను ఆరపెట్టుకుని తరలిస్తే మంచినది తేమ శాతం 17-25 లోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సర్పంచ్ పెనుమూడి రమేష్, ఎంపీడీసీ డొక్కు భూలక్ష్మి, పార్టీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావు, సమ్మెట ఆంజనేయులు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, ఎలక్ట్రికల్ ఈఈ బాస్కరరావు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా నివేశన స్థలాల మంజూరు

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పామర్రు: అన్ని వర్గాల ప్రజలకు అర్హతే ప్రామాణికంగా ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక ఒకటవ వార్డులోని యాదవాపురం వద్ద ప్రభుత్వ భూమిని ఆయన అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదవాపురంలో అర్హులైనవారికి ఇక్కడే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ భూములను పరిశీలించామని తెలిపారు. త్వరలో పామర్రు సచివాలయం-1 పరిధిలో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తామన్నారు. తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, సిబ్బంది రాము, లక్ష్మణరావు, పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డును వినియోగించుకోవాలి

ఏఎంసీ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్

గుడివాడ రూరల్: గుడివాడ మార్కెట్ పరిధిలోని రైతులు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు, నిల్వ చేసుకునేందుకు గుడివాడ మార్కెట్‌యార్డ్‌ను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్‌పర్సన్ మట్టా నాగమణి విక్టర్ పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డ్‌లో శుక్రవారం ఆమె మాట్లాడుతూ మార్కెట్‌యార్డ్‌లో ఉన్న ఓపెన్ ప్లాట్‌ఫామ్, ఖాళీ ప్రదేశాల్లో ఉచితంగా ధాన్యం ఆరబెట్టుకోవచ్చని రైతులకు వివరించారు. గిట్టుబాటు ధర రాని పక్షంలో ధాన్యాన్ని వెంటనే అమ్ముకునేందుకు ఇష్టపడని రైతులు యార్డ్‌లో ఉన్న గోదాముల్లో నిల్వ ఉంచుకుని నామమాత్రపు అద్దె చెల్లిస్తే సరిపోతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర వచ్చినప్పుడు గోదాము నుంచి తీసుకుని విక్రయించుకోవచ్చన్నారు. యార్డులో ధాన్యం నిల్వ ఉంచుతున్న రైతులకు ట్రేడర్లు, వ్యాపారస్తుల ద్వారా ధాన్యాన్ని కొనిపించేందుకు మార్కెట్ కమిటీ రైతులకు సహకరిస్తుందని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని యార్డ్ పరిధిలోని రైతులందరూ సద్వినియోగం చేసుకుని వినియోగించుకోవాలని సూచించారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమేద్దాం



మాట్లాడుతున్న కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి వీవీఎస్‌వీ లక్ష్మి

కైకలూరు: ఎయిడ్స్ వ్యాధికి గురైన రోగులను ప్రేమతో అందరూ ఆదరించాలని కై కలూరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి వీవీఎస్‌వీ లక్ష్మి సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కైకలూరు ప్రభుత్వాసుపత్రిలో వ్యాధి నివారణపై అవగాహన సమావేశం బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ జడ్జి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాధి పట్ల అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వైద్యులు, సిబ్బంది కీలకపాత్ర పోషించాలని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర శాస్త్రి, ప్యానల్ అడ్వకేట్ పి.పవన్‌కాంత్, డి. శివప్రసాద్, వైద్యులు రమాదేవి, సిబ్బంది ప్రసాద్, కృష్ణవేణి పాల్గొన్నారు.

కై కలూరు: ఎయిడ్స్ వ్యాధి అంటు వ్యాధి కాదని, అంటించుకునే వ్యాధని వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు బి.రఘునాథరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కాలేజీ రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ కె.రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని అంగలూరు ప్రభుత్వ జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీని ప్రారంభించి మానవ హారం నిర్వహించారు. గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కింద ర్యాలీ చేపట్టారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల వెంబడి ర్యాలీని కొనసాగిస్తూ.. ఎయిడ్స్‌ను అరికట్టా లని విద్యార్థులు ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

తోట్లవల్లూరు: ఎయిడ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమికొడదామని తోట్లవల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని తోట్లవల్లూరులో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని ఆరోగ్య సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ మాధవి, సీహెచ్ఓ కోటేశ్వరమ్మ, ఎంపీహెచ్ఈఓ మాణిక్యం, ఎంపీహెచ్ఎస్ అనిల్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పమిడిముక్కల: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వీరంకిలాకులో శుక్రవారం స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ నివారణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు అఖిల, కతూర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: మందులు క్రమం తప్పకుండా వాడితే ఎయిడ్స్‌ను నియంత్రించవచ్చని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. ఇందిరాదేవి అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంకిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2030 నాటికి కొత్తగా ఎయిడ్స్ కేసులు లేకుండా చూడాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందుకు ప్రభుత్వ సూచనలను తూచ తప్పకుండా పాటించాలని ఆమె సూచించారు. ఏఆర్‌టీ వైద్యులు డాక్టర్ వాసుదేవరావు, డాక్టర్ సుగుణావతి, అంకిత మేనేజర్ టి.అరుణ్‌కుమార్, పీడీ జి.బేబి సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

- **ఎయిడ్స్ రోగులకు పౌష్టికాహారం..** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్‌కే యూత్ కన్వీనర్ రామకృష్ణ ఎయిడ్స్ రోగులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.
- ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చిన్నారులకు పౌష్టికాహారాన్ని, నెల వారీ ఖర్చులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఇండియా ప్రతినిధులు పి.దేవి, పోతురాజు, నాగలక్ష్మి, సత్యవతి పాల్గొన్నారు.
- స్థానిక ఏఎన్నార్ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ యడ్లవల్లి శ్రీహర్ష మాట్లాడుతూ ఎయిడ్స్ బారిన పడినవారికి మనో ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. ఎయిడ్స్ బాధితులకు తరుచూ రక్త పరీక్షలు నిర్వహిస్తూ సీడీపీ కౌంట్ పెరిగేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, ప్రిన్సిపాల్ పీజీఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, గ్రంథాలయ అధికారిణి బీఎస్ఎస్ పద్మజ, రెడ్ రిబ్బన్‌క్లబ్ ఇన్‌చార్జ్ వి.నాగేంద్ర కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఓటర్ల జాబితా పరిశీలన

గుడివాడ టౌన్: పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితా పరిశీలించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆర్డీఓ పి. పద్మావతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం, ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సవరించబడిన ఓటర్ల జాబితాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి ఓటరు తమ బూత్‌ల వద్ద వివరాలను పరిశీలించుకోవలసిందిగా ఆర్డీఓ కోరారు. మార్పులు, చేర్పులు ఉంటే సవరించే అవకాశం ఉందన్నారు. ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ఆమె కోరారు. నందివాడ మండలంలోని అన్ని గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల వద్ద సవరించబడిన ఎన్నికల జాబితా అందుబాటులో ఉంటుందని తహసీల్దార్ వి.భవన్నారాయణ వేరొక ప్రకటనలో తెలిపారు.

మహాశివరాత్రికి ముందే మండపం నిర్మించాలి

ఎమ్మెల్యే డీఎన్నార్



కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: పాతాళ భోగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధిలో భాగంగా ప్రకార మండపం మహా శివ రాత్రికి ముందే నిర్మాణం పూర్తి చేసే విధంగా దేవస్థానం కమిటీల సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఆలయం ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన దేవస్థానం కమిటీల సభ్యుల సమావేశమంలో ఎమ్మెల్యే డీఎన్నార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ భోగేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి వార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, కై కలూరు మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, పీపీసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ చారిత్రక ఘట్టం

ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: రాష్ట్రంలో మరో చారిత్రక ఘట్టానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వర రావు (డీఎన్నార్) పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం 2003కు ముందు పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములపై సర్వహక్కులు కల్పిస్తూ ఏర్పాటు చేసిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ భూములపై నిరుపేదలకు సర్వ హక్కులు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం జగన్ తీసుకున్న నిర్ణయంతో లక్షలాది మంది పేద లబ్ధిదారులకు సర్వహక్కులు ఏర్పడ్డాయని తెలిపారు. మండలంలోని కోరుకొల్లు, కొండగి, తాడినాడ, పెద్దలంక గ్రామాల్లోని 291.17 ఎకరాల భూమిని 168 మందికి రైతులకు శాశ్వత పట్టాలను పంపిణీ చేశారు ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, సర్పంచ్ మసిముక్కు మారుతీ ప్రసన్న పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన కొనసాగిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెయ్యేరులో గడప గడపకు కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో పయనించాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి జగనన్న గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు చొప్పున నిధులు కేటాయించారని చెప్పారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ అల్లు సుశీల, ఎంపీటీసీ సభ్యుడు కోటే ప్రవీణ్, జాస్తి చంటి పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

గుడివాడ టౌన్: తమ విద్యార్థులు ముగ్గురు జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు అర్హత సాధించారని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం టీఎంఈ రాణి శుక్రవారం తెలిపారు. ఈనెల 3 నుంచి 9 వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే అండర్-17 జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో డి.రాజేష్, డిసెంబర్ 12 నుంచి 16 వరకు కర్ణాటక లోని టిప్టూర్‌లో జరిగే సబ్ జూనియర్ జాతీయ పోటీలకు శ్యామ్‌కుమార్, అండర్-14 విభాగంలో జార్ఖండ్ లోని రాంచీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో దివ్యభాస్కర్‌లు ఆంధ్రప్రదేశ్ తరుపున పోటీల్లో పాల్గొంటారన్నారు. తమ ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను, శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయుడు మడకా ప్రసాద్‌వైదేశిక, ఒ.ప ద్మరాణి, మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, కృష్ణాజిల్లా ఖోఖో సంఘం కార్యదర్శి మద్దినేని సత్యప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయం



కొట్టాడతో సెమీక్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ దంపతులు

కైకలూరు: ఏసు క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. కొట్టాడ ఎల్ఈఎఫ్ ప్రార్థనా మందిరంలో నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకలో ఆయన సతీమణి సునీతతో కలిసి శుక్రవారం పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ దంపతులు కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సైదు రాంబాబు, ఫాస్టర్ ఎలీషా, సంఘ పెద్దలు సైదు రాజబాబు, సైదు కామేష్, సైదు రాజశేఖర్, బలే జాషువా, సైదు జయరాజు, రాచమళ్ల లక్ష్మణరావు, సైదు నాగరాజు, సైదు సాయి బాబు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం



పెయ్యేరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా జగనన్న దీర్ఘకాలం కొనసాగాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెయ్యేరులో రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నవరత్నాలను అమలు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేశారన్నారు. పార్టీలకతీతంగా, అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అధికారం చేపట్టిన నాలుగున్నరేళ్లలో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిన జగనన్న వల్ల రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. తొలుత గ్రామంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత, సర్పంచ్ అల్లు సుశీల, ఎంపీటీసీ సభ్యుడు కోటే ప్రవీణ్, ఉప సర్పంచ్ దివి సతీష్, వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, శీలం రామకృష్ణ, జాస్తి చంటి, అల్లాభక్షు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం అని ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి అన్నారు. పల్లెకు పోదాం కింద వెణుతురుమిల్లిలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వలన లబ్ధి పొందిన లబ్ధిదారులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా డైరెక్టర్ పడమటి సుజాత, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మేడూరులో రూ.37.75 కోట్లతో అభివృద్ధి

పమిడిముక్కల: మండలంలోని మేడూరు గ్రామంలో శుక్రవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి', పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో డీబీటీ కింద రూ.25.15 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.12.60 కోట్లు కలిపి మొత్తం రూ.37.75 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేసినట్లు ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, పీఏసీఎస్ చైర్మన్ మినుకూరి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, మండల సచివాలయ కన్వీనర్ పరసా జగన్, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, పోలిమెట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: మండలంలోని భద్రిరాజుపాలెంలో పల్లెకుపోదాం, 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమాలు శుక్రవారం జరిగాయి. గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ కొక్కిలిగడ్డ హేమలత ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ ఆళ్ల చంద్రిక, ఉప సర్పంచ్ చాగంటి తిరుమలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం రుద్రపాక గ్రామంలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎంపీపీ పెయ్యల ఆదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రుద్రపాక సచివాలయ పరిధిలోని 4,949 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.13 కోట్ల 60 లక్షలు, అభివృద్ధి పనులకు రూ.కోటి 55 లక్షలు, మొత్తం రూ.15 కోట్ల 15 లక్షల వంతున వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి ఈశ్వరీకుమారి, ఎంపీటీసీ గుత్తా సత్యన్నారాయణ చౌదరి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గూడపాటి వెంకటేశ్వరరావు, కందుల నాగరాజు, సచివాలయ కన్వీనర్ దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, పి దివాకర్, ఎండీ రాము పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం శుక్రవారం గౌరీశంకరపురం-2 సచివాలయంలో జరిగింది. పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్డులోని 2,330 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.7 కోట్ల 19 లక్షల 5 వేల 199, పరోక్షంగా 943 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్ల 24 లక్షల 10 వేల 926, మొత్తం రూ.10 కోట్ల 43 లక్షల 16 వేల 125 వంతున జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందజేసిందన్నారు. అందుకే జగనన్నను తిరిగి ఆశీర్వదించాలని వక్తలు కోరారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్‌బాజీ, వైద్యవిభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, నాగమల్లేశ్వరరావు, మామిళ్ల ఎలీషా, శేషుబాబు, పాల్గొన్నారు.

నిమ్మకూరు(పామర్రు): మండలంలోని నిమ్మకూరు గ్రామ సచివాలయం వద్ద 'ఏపీకి జగనన్నే ఎందుకావాలి' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సచివాలయ పరిధిలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరలా మనందరం గెలిపించుకోవాలన్నారు. వైస్ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ పి.రత్నకుమారి, మండల సచివాలయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మొవ్వ: మొవ్వ గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సచివాలయ ప్రాంగణం వద్ద నిర్వహించారు. ముందుగా ఎంపీపీ కొండేటి ఇందిర, ప్రజా ప్రతినిధులు, నాయకులు వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాలు తెలిపే బోర్డుని ఏర్పాటు చేశారు. గ్రామంలో పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా రూ.17.73 కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు ఎంపీపీ తెలిపారు. సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులులతో పాటు సచివాలయ, వార్డు కన్వీనర్లు, పంచాయతీ పాలక మండలి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే' కార్యక్రమం పందిరిపల్లిగూడెం సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. జెడ్పీటీసీ కురేళ్ళ బేబీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీపీ అడవి కృష్ణమాట్లాడారు.

జగనన్నతోనే పేదరిక నిర్మూలన

కలిదిండి: జగనన్నతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్ పేర్కొన్నారు. పెదలంకలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి సంక్షేమ బోర్డులను ఆవిష్కరించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.